# వేసవి నేపథ్యంలో కాంట్రాక్ట్ కార్మికుల పని వేళలు మార్చాలి



కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి )

వేసవి కాలం నేపథ్యంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికుల పని వేళలో మార్పు చేయాలని కోరుతూ టి యు సి ఐ ఆధ్వర్యంలో శుక్రవారం సివిల్ జిఎం ధనసరి వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రగతీ శీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్ . టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు వై గోపాలరావు లు మాట్లాడుతూ వేసవి నేపథ్యం కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయనీ పేర్కొన్నారు. అయితే సివిల్ కార్మికులు, రోడ్స్ క్లీనింగ్, గార్డెనింగ్ (పార్క్ లు) ఇతర విభాగాల్ పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఎండ తీవ్రత దృష్ట అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మండుతున్న ఎండలు సమయంలో ప్రతి సంవత్సరం కూడా మానవతా దృక్పథంతో ఉదయం ఆరు గంటలకే పని ప్రారంభించి మధ్యాహ్నానికి ఎండలు ముదిరే సమయానికి పని ముగించేలా పనివేళల్లో మార్పు చేయడం జరుగుతుండేదన్నారు. అలాగే ఈ సంవత్సరం కూడా అలా సహకారాన్ని కొనసాగిస్తూ పని వేళలో మార్పు చేయాలని కోరారు. అంతేగాక వివిధ గనులు డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు, ప్రైవేటు వాహన డ్రైవర్లకు, కోల్ ట్రాన్స్ పోర్ట్ ,ఓబి వర్కర్లకు మజ్జిగ, ఓ ఆర్ఎస్ పాకెట్లు అందజేయాలన్నారు.ఓబి వర్కర్లకు సంబంధించి పని ప్రదేశాలలో చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని వివరించారు.ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని వడదెబ్బ బారిన పడకుండా కాపాడాలని కోరారు. డిపార్ట్మెంట్లో చదివేంద్రాలు ఏర్పాటు చేయాలని సివిల్ జిఎంని కోరగా త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు & పార్టీ శ్రేణులు



కొమురవెల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి) మార్చి.3

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన కీ.శే. ఎల్లయ్య , కర్రోల్ల లక్ష్మి ఏకైక పుత్రుడు రాజు మరియు సావిత్రి వివాహ మహోత్సవంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖశాంతులు, ఐశ్వర్యం, అభివృద్ధితో నిండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య, ఎరుపుల కృష్ణ, చెరుకు రమణారెడ్డి, దండు నర్సింహులు , ఎరుపుల రాజు, ఉప్పల వంశీకృష్ణ, శ్రీనాథ్ రెడ్డి, రవీందర్, కొల్పై కనకయ్య, ఆంజనేయులు, యాదగిరి, రామ్, లక్ష్మణ్ మరియు చింతల రమేష్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

**బంద్‌కు అన్ని వర్గాల సంపూర్ణ మద్దతు**

**డంపింగ్ యార్డ్ ఏర్పాటు వెంటనే ఉపసంహరించుకోవాలి**





హుజురాబాద్ ఏప్రిల్ 3, (తెలంగాణ వాణి)

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ ఏర్పాటు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ పాడి కౌశిక్ రెడ్డి, జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. హుజురాబాద్ పట్టణంలోని వ్యాపార, వాణిజ్య రంగాలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, హుజురాబాద్ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు. దేశానికి నాణ్యమైన విత్తనాలను అందించే ఈ ప్రాంతంలోని వ్యవసాయ భూములు నాశనం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని, లేదంటే భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నెల 7, 8 తేదీల్లో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో రెండు రోజుల పాటు పాల్గొంటానని తెలిపారు. బంద్‌కు సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గిరిజన బిడ్డలు ఉన్నత ఉద్యోగులుగా ఎదగాలి

**కొత్తగూడెం మేయర్ మూడు గణేష్**



కొత్తగూడెం (తెలంగాణ వాణి)

గిరిజన బిడ్డలు కార్పొరేట్ ఉద్యోగాలలో కూడా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కార్పొరేట్ రంగంలో కీలకమైన పదవుల్లోకి ఎదగాలని అందుకు అందరూ కష్టపడాలని కొత్తగూడెం మేయర్ మూడు గణేష్ తెలియజేశారు. కొత్తగూడెంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా రిలయన్స్ జియో ప్రాజెక్ట్ మేనేజర్ గా గత ఏడు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో పనిచేస్తూ తోటి ఉద్యోగులు, మరియు సమాజంలోని ప్రముఖులతో సత్సంబంధాలు ఏర్పరచుకొని స్నేహభావంతో మెలిగి పదోన్నతిపై గుజరాత్ జాంనగర్ లో దేశంలోని అతి పెద్దదైన రిలయన్స్ ఇండస్ట్రీస్ కి వెళ్తున్న రిలయన్స్ ప్రాజెక్ట్ మేనేజర్ భూక్య శేఖర్ ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబుతో కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ జిల్లా కోఆర్డినేటర్ బండి విజయభాస్కర్, అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జరుపుల ఉపేందర్, లావుడియా హరిలాల్, వంశీ , రమేష్ నాయక్, సాంబ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# గల్లీ గల్లీకో బెల్ట్ షాఫ్



**మనూర్ వైన్స్ నుండి తెల్లవారుజామున నుండేమద్యం తరలింపు**

**మైనర్ బాలుడితో పని చేయిస్తున్న వైనం**

నారాయణఖేడ్ (తెలంగాణ వాణి ప్రతినిధి)

మండల కేంద్రంలోని శ్రీ నల్ల పోచమ్మ తల్లి వైన్స్ నుండి ప్రతీరోజు తెల్లవారుజామున నుండే బెల్ట్ షాపు లకు మద్యం తరలింపు రవాణా జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. తెల్లవారుజాము 6 గంటలకే ఆటో, ద్విచక్ర వాహనాలపై మద్యం కాటన్ లను తరలిస్తున్నారు. అక్రమ మద్యం తరలింపు విషయమై ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించారు. వైన్స్ ముందు ఉన్న స్నాక్స్ దుకాణంలో మైనర్ బాలుడితో పనులు చేయిస్తుండటం మరింత ఆందోళన కలిగిస్తున్న విషయం. బాల కార్మికులతో పనులు చేయించడం చట్ట వ్యతిరేకం అందులోను వైన్, బార్ షాప్ ల వద్ద వాళ్ళని పనిలో పెట్టి వెట్టి చాకిరీ చేయిస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడం పట్ల గమనార్హం. సంబంధిత జిల్లా అధికారులు తక్షణమే దాడులు నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.





# మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి సాదర స్వాగతం పలికిన ఐజేయు నాయకులు



కరీంనగర్ (తెలంగాణ వాణి)

కరీంనగర్ జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి శుక్రవారం రాత్రి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కరీంనగర్ ఆర్డీవో కే మహేశ్వర్ సాదర స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందించి శాలువాతో సత్కరించారు. వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) నాయకులు శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆర్డిఓతో పలు అంశాలపై చర్చించారు. మీడియా అకాడమీ చైర్మన్ ను కలిసిన వారిలో సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి లక్ష్మణ్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఉషారాణి, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్, వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు (ఐజేయు) గాండ్ల శ్రీనివాస్, జర్నలిస్టు యూనియన్ నాయకులు ఒంటెల కృష్ణ, ఎలగందుల రవీందర్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# ఇదేమి చోద్యం రామా?!

**అర్హతలేని వారికి తెల్ల రేషన్ కార్డులు**

**వేలల్లో జీతాలు ప్రభుత్వానికి నష్టం**

**ఈదేమి పని రాము!**

**డబ్బు సంపాదన ధ్యేయంగా బ్రోకరేజ్ పనులా?**

**సమగ్ర విచారణకు వై ఎఫ్ డి ఆర్ డిమాండ్**



4/3/26, 12:12 PM FSC Search

ఆహార భద్రత కార్డు
తెలంగాణ ప్రభుత్వం

ఆహార,పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాలు

HOME

FSC Ration Card Search

FSCRefNo | RationCard No 369310309652 | Old RationCard No | Search

RATION CARD DETAILS

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| New Ration Card No : | 369310309652 | FSC Reference No . : | UHO868654025934 | Card Type : | FSC | Application Status : | Approved |
| Application No : | | SKS Form No : | | Office Name : | Amrabad | FPShop No : | 3402021 |
| Head of the Family : | xxxxxxxxxx | District : | Nagarkarnool | IMPDS Status : | No | | |
| Gas Connection : | No | Consumer No : | 0 | KeyRegister Sl.No : | 373(3402021) | Old RCNo : | |

RATION CARD MEMBER DETAILS

| S No | Member Name |
|---|---|
| 1 | KAVIDI DEVI JAYA LAXMI |
| 2 | KAVIDI DEVI DEEPIKA |
| 3 | KAVIDI DEVI AKHIL |
| 4 | KAVIDI DEVI RAMU |

https://epds.telangana.gov.in/FoodSecurityAct/?wicket:bookmarkablePage=:nic.fsc.foodsecurity.FscSearch

హైదరాబాద్/కొత్తగూడెం (తెలంగాణ వాణి)

అర్హత లేని వారికి తెల్ల రేషన్ కార్డులు రు. వేలల్లో వేతనాలు పొందుతున్న నేపథ్యంలో ప్రభుత్వానికి ఎంత నష్టం జరుగుతుందోనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. తెల్ల రేషన్ కార్డులతో పాటు ఫేక్ డిగ్రీ పట్టాలద్వారా తప్పుడు మార్గాలు పాల్పడుతున్నారన్న విషయాలు వెలుగు చూస్తున్నాయి. కేవలం డబ్బు సంపాదన కోసమే బ్రోకరేజ్ చేస్తున్నారని విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. అయితేనాగర్‌కర్నూల్ జిల్లాలోని అమ్రాబాద్ మండలం బ్రహ్మగిరి పంచాయతీ లో తెల్ల రేషన్ కార్డుల కేటాయింపులో అవకతవకలు జరిగినట్లు వెలుగులోకి వస్తున్నాయి. నెలకు వేలల్లో జీతం పొందుతున్న శ్రీశైలం జల విద్యుత్ కేంద్రంలో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగులు అర్హతలేని పరిస్థితుల్లోనూ తెల్ల రేషన్ కార్డులు పొందుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.స్థానికంగా పనిచేస్తున్న ఒక ఉద్యోగి కావిడిదేవి రాము ఎస్ఎల్బిహెచ్ఎస్‌లో గ్రేడ్ 2 ఆర్టిసన్‌గా విధులు నిర్వహిస్తూ నెలకు సుమారు రూ.50,000 వరకు వేతనం పొందుతున్నారని తెలుస్తోంది. అయితే ఇలా తప్పుడు సమాచారంతో తెల్ల రేషన్ కార్డు పొందినట్లు తోటి ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. సంబంధిత రేషన్ కార్డు నంబర్–369310309652 గా గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ కార్డు ద్వారా సదరు వ్యక్తి అనేక సంక్షేమ పథకాలు పొందడం ద్వారా ప్రభుత్వం ఆర్థికంగా నష్టపోతున్నట్లు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అంతేగాక ఇది సరిపోదన్నట్లుగాబ్రోకర్ గా పనిచేస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కాంట్రాక్టర్లు, అధికారులకు మధ్యవర్తిత్వం చేసి ఆర్థిక లావాదేవీల్లో పాల్గొంటున్నాడని ఆరోపణలు ఉన్నాయి. సహచర ఉద్యోగుల నుండి డబ్బులు వసూలు చేయడంలో కూడా ఈయనకీలక పాత్ర పోషిస్తున్నాడని వాదనలు వినిపిస్తు న్నాయి.

**విద్యార్హతలపై అనుమానాలు?**

సేవా గ్రంథం వివరాల ప్రకారం, సంబంధిత ఉద్యోగి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుండి 20092013 మధ్య బీఏ పట్టా పొంది నట్లు నమోదు ఉందని తెలుస్తోంది. అయితే, పై అధికారుల అనుమతి లేకుండా ఈ పరీక్షలు ఎలా రాశాడు? అవసరమైన నోటిఫికేషన్లు, అనుమతులు లేకుండానే డిగ్రీ ఎలా సాధిం చాడు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తోటి ఉద్యోగుల ద్వారా అందిన సమాచారం ప్రకారం, సంబంధిత అనుమతులు తీసుకోలేదని విశ్వసినీ వర్గాల ద్వారా తెలుస్తోంది. దీంతో, ఈ డిగ్రీ చెల్లుబాటు పై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అవసరమైతే సర్టిఫికెట్లు కొనుగోలు చేశాడా? అనే అంశం కూడా తేలాల్సి ఉంది. సమాచార హక్కు చట్టం కింద రాము ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండానే ఎగ్జామ్స్ రాసినట్లు తెలుస్తోంది.

**విజిలెన్స్ విచారణకు డిమాండ్**

ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్కు చెందిన విజిలెన్స్ డిపార్ట్మెంట్ ద్వారా ఈ విషయాన్ని సమగ్రంగా విచారించాలని కోరుతున్నారు. స్లభేస్ లో మరికొంతమంది ఉద్యోగులు కూడా వైట్ రేషన్ కార్డు అర్హత లేనప్పటికీ అక్రమంగా పొంది వాడుతున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా యూత్ ఫోరమ్ ఫర్ డెమోక్రటిక్ రైట్స్ ( వై.ఎఫ్.డి.ఆర్ ) ప్రెసిడెంట్ పి. బేబీ మాట్లాడుతూ ఈ అంశంపై పూర్తి నివేదిక సిద్ధం చేసి నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు. అర్హత ఉన్న వారికి మాత్రమే తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని, అర్హతలేని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.